నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్
నారాయణపేట

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 1, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES

## నల్లమల యాత్రకు గ్రీన్‌సిగ్నల్

- నేటి నుంచి సఫారీ యాత్ర
- ఆన్‌లైన్‌లో బుకింగ్ సదుపాయం
- మన్ననూర్ ఫారెస్టు రేంజ్ అధికారి ఈశ్వర్

IV

- రూ.13,500 కోట్ల పనులు చేపడుతున్నా.. ఉమ్మడి జిల్లాకు మాత్రం ప్రయోజనం శూన్యం
- పీఆర్ఎల్ఐకి జాతీయ హోదాపై డిమాండ్ల వెల్లువ
- కృష్ణా జలాల్లో నీటివాటా తేల్చకుంటే ఇక ప్రజాగ్రహమే..
- సాగు, తాగునీటి ఊసేలేదు.. ఆవాస్ యోజనపై ఆవాజే లేదు..
- ఎన్నికల వేళ బీజేపీ నేతల హడావిడి
- ఆయా రామ్.. గయా రామ్.. అన్నట్లు గత పర్యటనలు

సెంటర్ స్ప్రెడ్‌లో..





నాడు

ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని అప్పన్నపల్లి గ్రామం వద్ద ఉన్న రైల్వే గేటు. ఇక్కడ రైలు వచ్చే సమయంలో గేట్ పడడంతో రోడ్డుకు రెండువైపులా వాహనాలు గంటల కొద్దీ నిలిచిపోయేవి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అత్యవసర వైద్య సేవలు అందక కొందరి ప్రాణాలు కూడా పోయిన సందర్భాలు ఉన్నాయి.



నేడు

తెలంగాణ ఏర్పడ్డాక మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీనివాస్‌గౌడ్‌ను సీఎం కేసీఆర్ మంత్రిగా నియమించారు. దీంతో ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హయాంలో పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్నది . జిల్లా కేంద్రానికి సమీపంలోని అప్పన్నపల్లి గ్రామం మున్సిపాలిటీలో విలీనం కాగా.. ట్రాఫిక్‌కు కేరాఫ్‌గా ఉన్న రైల్వే గేట్ వద్ద రెండో ప్లై ఓవర్ నిర్మాణాన్ని అనతి కాలంలోనే పూర్తి చేశారు. దీంతో వాహనదారులకు రైల్వే గేటు కష్టాలు తీరాయి. వాహనాలు రయ్యుమంటూ దూసు కెళ్తున్నాయి.

### బీజేపీ ఎన్నికల స్టంట్

# రిక్తహస్తం!

- 'పాలమూరు' గోస పట్టించుకోని ప్రధాని మోదీ
- నేడు మహబూబ్‌నగర్‌లో ఆంక్షల మధ్య పర్యటన

బీజేపీ మరోసారి ఎన్నికల స్టంట్‌కు తెరలేపింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ పార్టీ నేతలు అనవసర హంగామాతో హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటనతో జనాదరణ పొందాలని ఎత్తులేశారు. ఈ క్రమంలో ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాని మోదీ రానున్నారు. భూత్పూరు సమీపంలో బహిరంగ సభ నిర్వహణకు ఆ పార్టీ నేతలు సన్నాహాలు చేశారు. అయితే ఈ పర్యటనలో రూ.13,500 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను వర్చువల్ విధానంలో చేస్తున్నా.. ఉమ్మడి జిల్లాకు ప్రయోజనం చేకూరే ఒక్క పని అందులో లేకపోవడం కొసమెరుపు. గత ఎన్నికల సమయంలోనూ పాలమూరుకు వచ్చి హామీలు గుప్పించినా నేటికీ అమలుకు నోచుకోలేదు. దీంతో 'ఆయా రామ్.. గయా రామ్'.. అన్నట్లు ఉన్న ఆయన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈసారి మళ్లీ వస్తున్నారన్న వార్త తప్పా.. ఈ ప్రాంతానికి చేస్తున్న అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు. గతంలో పీఆర్ఎల్ఐకి జాతీయ హోదా ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించగా.. ఈసారి ఇవ్వాల్సిందేనన్న డిమాండ్ ప్రజలు, రైతుల నుంచి వినిపిస్తున్నది. కృష్ణా జలాల్లోనూ నీటి వాటా తేల్చకుంటే ప్రజాగ్రహానికి గురిగాక తప్పదని మంత్రులు, ఎమ్మెల్యేలు హెచ్చరిస్తున్నారు.

*- మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



మహబూబ్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## లక్ష కోట్ల ప్యాకేజీ ఇవ్వాలి

- రావుడు, పోవుడు కాదు.. ప్రయోజనం ఉండాలి
- 'పాలమూరు'కు జాతీయ హోదా కల్పించాలి
- కృష్ణానీటిలో వాటా తేల్చేటైం లేదా..?
- పీఎం మోదీతో సహా ఎంతమంది జేజమ్మలు వచ్చినా ఏమీ చేయలేరు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో డబుల్‌బెడ్రూం ఇండ్ల ప్రారంభం

వివరాలు 8లో..

- కులమతాలకతీతంగా ప్రజల జీవనం
- సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి
- హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ

5

- పేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు
- హాజరైన ఎంపీ మన్నె, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి మహమూద్‌అలీ, చిత్రంలో ఎంపీ మన్నె, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి